క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు : మండలంలోని గట్టుసింగారం గ్రామంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ నూతన కమిటీని గురువారం నియోజకవర్గ పాస్టర్ల ఫెలో షిప్ అధ్యక్షుడు మందుల బాబారావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పాస్టర్ల ఫెలోషిప్ మండల అధ్యక్షుడిగా శీలం జాషువా, ఉపాధ్యక్షుడిగా దేవసహాయం, ప్రధాన కార్యదర్శిగా జాకబ్, సహాయ కార్యదర్శి ఇస్సాకు, కోశాధికారి నతానియల్, సలహాదారులు సుందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దానియల్, బాపు ,బాబురావు, మోషే పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చిన్నం శ్రీనివాస్

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చందుపట్ల గ్రామానికి చెందిన చిన్నం శ్రీనివాస్‌ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు అడెం సంజీవరెడ్డి గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన కార్యదర్శిగా నాగయ్య
మండల పరిధిలోని కునూరు గ్రామానికి చెందిన నుచ్చు నాగయ్య ను డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ గురువారం డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా షఫీయొద్దీన్

ఆత్మకూరు(ఎం): మండల డిప్యూటీ తహసీల్దార్‌గా షఫీయొద్దీన్ నియామకమయ్యారు. కలెక్టరేట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ డీటీగా పని చేసిన శేఖర్ చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మేళ్లచెర్వుతండాకు చెందిన పలువురు నాయకులు గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వాడ్యా భాస్కర్, బీమా, బొజ్యా, గణేష్, సాలా, శక్రు, వస్యలున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బాలకిషన్ పాల్గొన్నారు.

మెడిసిటీ ఆస్పత్రి సేవలు అభినందనీయం

బొమ్మలరామారం : మెడిసిటీ ఆస్పత్రి సేవలు అభినందనీయమని సర్పంచ్ రామిడి కవితా రామకృష్ణ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో గురువారం మేడ్చల్ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు హృదయ, రాహుల్, మార్కెటింగ్ ఇంచార్జ్ కుమార స్వామి, సత్యనారయణ, చేరాలు, సుజాత పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో అన్నదమ్ములకు జైలు శిక్ష

అడ్డగూడూరు: హత్యాయత్నంలో కేసులో అన్నదమ్ములకు ఐదేళ్ల జైలుశిక్ష, రూ.1000 విధిస్తూ భువనగిరి అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు వెలువరించారు. అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన శ్రీను, బాషబోయిన శేఖర్ అన్నదమ్ములు. భూ వివాదంలో అదే గ్రామానికి చెందిన తమకు వరుసకు అన్న అయిన బాషబోయిన లింగయ్యపై 2019లో హత్యాయత్నం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అన్నదమ్ములిద్దరిపై కేసు నమోదయ్యింది. ఈ కేసు తుది విచారణలో భాగంగా గురువారం భువనగిరి అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో న్యాయమూర్తి ఆధారాలు అన్నీ పరిశీలించి హత్యాయత్నం చేసినట్లు నిర్ధారించుకుని బాషబోయిన శ్రీను, బాషబోయిన శేఖర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ మేరకు నిందితులు ఇద్దరిని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

సబ్సిడీ గొర్రెలు పంపిణీ చేయాలని వినతి

ఆలేరురూరల్ : సబ్సిడీ గొర్రెలు పంపిణీ చేయాలని కోరుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్ల కాపరిదారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జెల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉప్పలయ్య, బందెల సుభాష్, బీరుమళ్ల బాలయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిలో శివాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం శివ భక్తులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆదిమూలం శంకర్, కుక్కల నరసింహ, శంకరయ్య, బండి స్వామి, దాసు, వెంకటేశం, రమేష్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు సుర్వి సతీష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం పరామర్శించారు. ఆయన వెంట మల్లేశం, సత్యప్రకాష్, నరేందర్, దశరథ, ఆమేర్, శివ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లకు వెళ్లేదెలా..

- పాతగోశాల, జెడ్పీ పాఠశాల ముందు నుంచి రింగ్‌రోడ్డు నిర్మాణం
- పాఠశాలకు వచ్చేందుకు నిర్మించని మెట్ల దారి
- ఇక్కడే పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడంతో ఓటర్లు ఇబ్బందులు పడే అవకాశం


పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసిన పాఠశాలకు ఎత్తైన మట్టి దిబ్బె నుంచి వెళ్తున్న విద్యార్థులు

యాదగిరిగుట్ట: అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తాం.. ఓటు వేసేందుకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికల అధికారులు పదేపదే చెబుతున్నారు. కానీ కొన్ని పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు సరైన దారులు లేని పరిస్థితులు ఇంకా ఉన్నాయి. యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగోశాల సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 145, 146, 147 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. అయితే ఈ పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు సరైన దారి లేక ఓటర్లు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. యాదాద్రి అభివృద్ధిలో భాగంగా పాతగోశాల, జెడ్పీ పాఠశాల ముందు నుంచి రింగ్ రోడ్డును వేశారు. రింగ్ రోడ్డు నుంచి పాఠశాలకు వచ్చేందుకు మెట్లను నిర్మించలేదు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులతో పాటు ఇతరులకు తీవ్రంగా ఇబ్బందులు ఎదురవుతాయని పలువురు వాపోతున్నారు.

మూడు బూత్‌లు.. 3,161 ఓటర్లు
యాదగిరిగుట్ట మున్సిపాలిటిలో 14 పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో 13,129 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రధానంగా పాతగోశాలలో జెడ్పీ సెక్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 145బూత్‌లో 1,339, 146వ బూత్‌లో 853, జడ్పీ బాలికల పాఠశాలలోని 147 బూత్‌లో 969 మంది ఓటును వేయనున్నారు. ఈ మూడు బూత్‌లలోనే 3,161 మంది ఓటు వేయనున్న నేపథ్యంలో రింగ్ రోడ్డు నుంచి పోలింగ్ కేంద్రానికి రావాలంటే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు..
పాత గోశాల సమీపంలో ఉండే జిల్లా పరిషత్ సెక్సెస్ పాఠశాల, జెడ్పీ బాలికల పాఠశాలకు వెళ్లేదుకు ప్రస్తుతం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రింగ్ రోడ్డు నుంచి పాఠశాలలోకి వెళ్లేందుకు సాహసాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం ఓట్లు వచ్చిన నేపథ్యంలో రింగ్ రోడ్డు నుంచి పాఠశాల గేట్ వరకు మెట్లు ఏర్పాటు అవుతాయనే ఆశతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.

మెట్లు ఏర్పాటు చేయాలి



పాతగోశాలలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలో రింగ్ రోడ్డు నిర్మించడంతో అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పాఠశాలలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డు నుంచి పాఠశాలకు వెళ్లేందుకు మెట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.
– వడ్లోజు వెంకటేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు

ఎవరూ స్పందించడం లేదు



జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు విన్నవించిన ఎవరూ స్పందించడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి రింగ్ రోడ్డు నుంచి పాఠశాల గేలు వరకు మెట్లను నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.
– బెలిదే అశోక్, స్థానికుడు

కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నకిరేకల్ మాజీఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేట జేపీ గార్డెన్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకే కాంగ్రెస్‌పార్టీలో చేరానన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్‌పార్టీని కోరుకుంటుందని తెలిపారు. అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెబుతున్న నాయకులు ఐదేండ్లలో ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అనంతరం బోగారం, జనంపల్లి, సర్నేనిగూడెం గ్రామాలకు చెందిన వివిధపార్టీల నాయకులు వేముల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న రమేష్, మడూరి జ్యోతీ, తాటిపాముల శేఖర్‌గౌడ్, ఎండీ జమీరొద్దిన్, గోదాసు పృథ్వీరాజ్, బత్తుల నవీన్‌గౌడ్, అయ్యాడపు నర్సిరెడ్డి, ఆకవరపు మధుబాబు, వనం విఠల్, నోముల మారయ్య, పున్న నారసింహ, పూస బాలనర్సింహ, గంపల రామచంద్రారెడ్డి, సింగనబోయిన జంగయ్య, అయిటిపాముల పెద్దులు, గర్దాసు సురేష్, గుర్జాల మహేష్‌రెడ్డి, సంగిశెట్టి సుదర్శన్, సతీష్, పోతుల మత్స్యగిరి, సైదులు, గోయల్, గోగు హరిప్రసాద్, ఐలయ్య, అంజిరెడ్డి, సత్తయ్య, వెంకటేశ్వర్‌రావు, పరమేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ సభను అడ్డుకుంటాం

భువనగిరిటౌన్ : సీఎం కేసీఆర్‌ను సభను అడ్డుకుంటామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. గురువారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యమ కారుల సంక్షేమానికి చేసింది శూన్యమన్నారు. కార్యక్రమంలో శివ శంకర్, అనిల్‌కుమార్, హీరేకర్ హరికాంత్, దశరథ, శ్రీరాములు, సత్యం గౌడ్ పాల్గొనారు.

జిల్లా వైద్యాధికారి పరిపూర్ణాచారికి సన్మానం

వలిగొండ : మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి పరిపూర్ణాచారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఆస్పత్రి సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్‌కళ్యాణ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోదమ్మ, డాక్టర్లు జ్యోతి, భరత్, ఉదయ్, సుధీరరెడ్డి, రుద్రాణి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి


పార్టీలో చేరినవారితో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల అంజయ్య సులోచన, నాయకులు తోట శ్రీనివాస్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బీరెడ్డి సందీప్‌రెడ్డి, బీరెడ్డి గౌతమ్‌రెడ్డి, పుట్ట స్వామిగౌడ్, ప్రతాప్, ఎట్టయ్య, యువకులు శ్రీశైలం, లింగాల శ్రీశైలం, గ్యార సాయికృష్ణ, కొమ్ము సురేశ్, బండారి మహేశ్, కొడిసెల భాను, పర్వతం శ్రీశైలం, నర్సింహ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, యువజన అధ్యక్షుడు దోసపాటి రాజు, ప్రధానకార్యదర్శి అందెల గోవర్ధన్, భూషణం, లలిత, బందారపు పెద్ద నర్సింహ, అశోక్, లింగాల మల్లేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి


యాదగిరిగుట్ట : కాంగ్రెస్ కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పీఏసీఎస్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ శాఖ మాజీ అధ్యక్షుడు కాటబత్తిని ఆంజనేయులు, ఆత్మకూరు (ఎం) మండలం పోతిరెడ్డిపల్లి, బొమ్మలరామారం మండలం లక్ష్మీతాండ, చౌదరిపల్లి, మోటకొండూర్ మండలం కొండాపూర్, గుండాల మండలం బండకొత్తపల్లి, రాజాపేట మండలం నమిలే, పాముకుంటకు చెందిన పలువురు నాయకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజు, బంధారపు భిక్షపతి, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఆకుల గణేష్, శేఖర్ పాల్గొన్నారు.

అధికారులను బదిలీ చేయాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

మోత్కూరు : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని అధికారులను తక్షణమే బదిలీ చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తనకు అనుకూలంగా ఉన్న అధికారులనే నియమించుకున్నారన్నారు. ప్రజలను ప్రలోభ పెట్టి బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓట్లు వేయించుకునే అవకాశం ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య, ఋషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీనివాస్, ఎర్రానిపల్లి సందీప్, వల్లందాస్ నవీన్, ఆలకుంట్ల శ్రీను, దొండ శ్రీశైలం, గుండు రాజేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వలిగొండ : ఎన్నికల కోడ్‌లో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని సంగం వద్ద పోలీసులు, రెవెన్యూ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఆధారాలు లేకుండా నగదు తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తామని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

కప్రాయపల్లి వద్ద రూ.లక్ష నగదు పట్టివేత..
ఆత్మకూరు(ఎం) : మండలంలోని కప్రాయపల్లిలో గురువారం రాత్రి ఎస్ఎంఎఫ్‌టీ అధికారులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఓర్సు వేణు హైదరాబాద్ నుంచి మోత్కూరుకు వస్తుండగా కప్రాయపల్లి వద్ద తనిఖీ చేయగా ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.లక్ష నగదు పట్టుకుని సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆధారాలు లేకుండా రూ.50వేల కంటే ఎక్కువ నగదు తరలించొద్దన్నారు.

రూ.90వేల నగదు పట్టివేత
భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. గురువారం మండలంలోని జలాల్‌పురం గ్రామ శివారులో పోచంపల్లి పోలీసులు, ఫ్లెయింగ్ స్క్వాడ్ బృందం సంయుక్త నిర్వహించిన వాహనాల తనిఖీలో పోచంపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వ్యాపారి రావూరి సుబ్బారావు వాహనంలో రూ.90వేల నగదును పట్టుకున్నారు. ఈ నగదుకు ఎలాంటి పత్రాలను చూపించకపోవడంతో సీజ్ చేసి భువనగిరి ఫ్లెయింగ్ స్క్వాడ్ బృందానికి అప్పగించినట్లు ఎస్ఐ విక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలో ఫ్లెయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు కృష్ణమూర్తి, ఎండీ మాజిద్, ఎస్ఐ సురేశ్ తదితరులు ఉన్నారు.

భువనగిరి క్రైం : ఎన్నికల్లో కోడ్ నేపథ్యంలో గురువారం గంజ్ మార్కెట్ యార్డ్ వద్ద పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఏఎస్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నేడు సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మోత్కూరు మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అడ్డగూడూరు : మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికాలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అందమైన బతుకమ్మలకు నగదు బహుమతులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో నిర్వహించనున్న ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో అందమైన బతుకమ్మలు తయారు చేసిన వారికి నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు డి.అరవిందరాయుడు, కార్యదర్శి గుమడెల్లి వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.8 వేలు, తృతీయ బహుమతి రూ.6 వేలు, 40 మందికి ప్రోత్సాహక బహుమతులుగా రూ.1,116 ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ నెల 31వరకు ఓటరు నమోదుకు అవకాశం

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 31 వరకు కొత్త ఓటరు నమోదుకు అవకాశం ఉందని తహసీల్దార్ వీరాబాయి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ నర్సిరెడ్డి, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

జిల్లావ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆడి పాడారు. – సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : జీనియస్ హైస్కూల్‌లో..


బొమ్మలరామారం : మర్యాల జెడ్పీ హైస్కూల్‌లో..


భువనగిరిరూరల్ : దివ్యబాల స్కూల్‌లో..


ఆత్మకూరు(ఎం): బ్రిలియంట్ స్కూల్‌లో ..


గుండాల : కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో..


భూదాన్‌పోచంపల్లి : జిల్లా పరిషత్ పాఠశాలలో..


రాజాపేట : నెమిల ఉన్నత పాఠశాలో ..


మోత్కూరు : లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో..


మోటకొండూర్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


మోత్కూరు : జెడ్పీహైస్కూల్‌లో..


అడ్డగూడూరు : బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


సువర్ణారెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

భువనగిరిరూరల్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు చిరుదుప్ప సువర్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పీబీ, చింతబోర్డుతండాలలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడని ఈ ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఓటర్లకు వివరించి భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో దశమి, కొమురమ్మ, స్వరూప, జ్యోతి, ప్రసాద్, రామారావు, శ్రీను, రాజు, యాదయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి
బీబీనగర్: కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఉమ్మడి నల్లగొండ కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాలు చిరుదుప్ప సువర్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చింతబొడు తండాలో నిర్వహించిన గడప గడప కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో లాలుప్రసాద్, రామరావు, రెడ్యా, శ్రీను, స్వరూప, జ్యోతి, దశమి, చంద్రకళ పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడులు


ఆత్మకూరు(ఎం) : పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని అల్లాపురం, దండుమల్కాపురం గ్రామాల్లోని బెల్టు దుకాణాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. రూ. 25వేల విలువైన బీర్లు, మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఎస్.దేవేందర్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో బెల్టు దుకాణాలు మూసివేయాలని సూచించారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బెల్టు దుకాణాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలోని దబ్బేటి దయానంద్, కోరె అశోక్ దుకాణాల్లో తనిఖీలు చేసి రూ.10వేల విలువ గల మద్యం సీసాలను పట్టుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దొమ్మేటి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నోటీసులు అందజేత
గుండాల : మండలంలోని పలు బెల్టు దుకాణాల నిర్వాహకులకు ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు గురువారం నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, సిబ్బంది రమేష్‌రెడ్డి, వెంకటేష్, రెహమాన్, రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

ఊదరి యాదగిరి ఆశయ సాధనకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ఊదరి యాదగిరి ఆశయ సాధనకు కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం యాదగిరి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బాలరాజు, ఎల్లయ్య, నర్సింహ, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ఆత్మకూరు(ఎం) : విద్యుదాఘాతంతో ఓ ఎద్దు మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని మొరిపిరాల గ్రామపంచాయతీ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. గ్రామపరిధిలోని పాలిమరాజుల బావికి చెందిన యాస రాజిరెడ్డి ఎద్దు మొరిపిరాల బిక్కేరువాగు సమీపంలో మేత మేపుతుండగా లోడి నర్సయ్య వ్యవసాయ భూమి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.1.60లక్ష వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆర్ఐ పంచనామా నిర్వహించారు.

అధికారమే ధ్యేయంగా పనిచేయాలి

భువనగిరిటౌన్: అధికారమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని యువజన కాంగ్రెస్ ఎన్నికల రాష్ట్ర ఇన్‌చార్జ్ వర్ధన్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలోని ఓ హోటల్‌లో నిర్వహించిన పార్లమెంట్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి, అవైస్ చిస్తీ, బర్రె నరేష్, తదితరులు పాల్గున్నారు

కరపత్రాల ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను గురువారం దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు చండీకేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 23 వరకు దేవి శరన్నవ రాత్రోత్సవాలు, చండీయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు ఎం. రమేశ్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, యాదగిరి, రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పారిజాత, కృష్ణ, పాండురంగ శాస్త్రీ పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : నవంబర్ 2నుంచి 5వ తేదీ వరకు పాట్నాలో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో సీపీఐ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, వీరస్వామి, ముత్యాలు, అంతయ్య తదితరులు ఉన్నారు.